COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 24 జూన్, 2022.

# రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి అభ్యర్థికి వైఎస్సార్‌సిపి, టిడిపిలు మద్దతు ఇవ్వొద్దు

**- సిపిఐ(యం) విజ్ఞప్తి**

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి రాష్ట్రపతి అభ్యర్థికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతునివ్వడం గర్హనీయం. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా బిజెపిని ఓడించేందుకు ముందుకు రావాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేస్తున్నది.

ఒక గిరిజన అభ్యర్థిని రాష్ట్రపతిగా నిలబెట్టారన్న సాకుతో సామాజిక న్యాయాన్ని జోడించి తమ తప్పును కప్పెట్టుకోవడం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తగదు. బిజెపి అధికారంలో ఉన్న ఈ ఎనిమిదేళ్ళలో బిజెపి ఆదివాసీ హక్కులను దారుణంగా దెబ్బతీసింది. అటవీ హక్కుల చట్టాన్ని నీరుగార్చింది. రిజర్వేషన్లను దెబ్బతీసింది. ఆదివాసీ అభ్యర్థి పేరుతో ఇలాంటి పార్టీకి మద్దతునివ్వడం సామాజిక న్యాయానికే విఘాతం కలిగిస్తుంది. మనువాద మతోన్మాద విధానాలతో కుల, మత విద్వేశాలు రగిలిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్‌కు లౌకిక పార్టీగా చెప్పుకునే వైఎస్సార్ కాంగ్రెస్ ఎలా మద్దతునిస్తుంది? సామాజిక న్యాయం కోసం కట్టుబడి ఉన్నామన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇది తగదు. దళిత, ఆదివాసీ, మైనారిటీ హక్కుల రక్షణకు వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ నిర్ణయం గొడ్డలిపెట్టు.

బిజెపి అభ్యర్థికి వైఎస్సార్‌సిపి పార్టీ మద్దతువల్ల రాష్ట్రానికి, సామాజిక న్యాయానికి మరింత అన్యాయం జరుగుతుంది. అధికార పార్టీ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఐ(యం) కోరుతున్నది. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్ష పార్టీలు బలపరుస్తున్న ఉమ్మడి అభ్యర్థికి మద్దతు తెలిపేందుకు ముందుకు రావాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి